

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శనివారం, మార్చి 28, 2026 పేజీలు: 5


# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

## -పట్టు వస్త్రాలు-తలంబ్రాలను సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



నాగర్ కర్నూల్ :మార్చ్ 27
ప్రజా జ్యోతి

శ్రీరామ నవమి సందర్బంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రామస్వామి దేవాలయంలో సీతా రాముల కళ్యాణం ఘనంగా వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సరితా రెడ్డి దంపతులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో,






## ప్రాణసంకటంగా మారిన కుక్కల బెడద అటకెక్కిన జంతు జనన నియంత్రణ

చిన్నారులు ఆడుకునేందుకు వీధుల్లోకి వెళ్లినా, దైనందిన కార్యకలాపాలకు బయటికి వెళ్లిన పెద్దవారైనా.. వీధుల్లో ఒంటరిగా సంచరిస్తుంటే ఎప్పుడు ఏ వైపు నుంచి వచ్చి వీధి కుక్కలు దాడి చేస్తాయో తెలియని భయానక పరిస్థితులు నెలకొన్నాయి. వీధి కుక్కల నియంత్రణకు, వాటి సంక్షేమానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చేపట్టాల్సిన చర్యలు పట్టణాలు, గ్రామాల్లో అమలుకావడం లేదు. దీంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగి గుంపులుగా సంచరిస్తూ దాడులకు తెగబడుతున్నాయి.

**కుక్కకాటుతో గాయాలే కాదు.. రేబిస్ సైతం**

వీధుల్లో కుక్కల బారిన పడుతున్న చిన్నారులు, పెద్దలకు గాయాలే కాదు కుక్కకాటు కారణంగా రేబిస్ వ్యాధి సంక్రమించే ప్రమాదం ఉంది. కుక్కకాటుకు గురికావడమే కాదు కొన్నిసార్లు దాని లాలాజలం కారణంగా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు వెంటనే బయటకు కనిపించకపోయినా మూడు మాసాల వరకు ఎప్పుడైనా బయటపడవచ్చు. జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు మొదట కనిపించి రోజులు గడుస్తున్న కొద్దీ ఆ మనిషి ప్రవర్తన విపరీతంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ కారణంగా కుక్కకాటుకు గురైన సందర్భంలో వెంటనే వైద్యులను సంప్రదించి యాంటి రేబీస్ చికిత్స తీసుకోవల్సి ఉంటుంది. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాథమిక

## కవిత కొత్త పార్టీ?

# 'సర్వోదయ తెలంగాణ'

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ నాయకురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించి రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ



## వేడి గంజిలో పడి మూడేళ్ళ బాలిక మృతి

కృష్ణ : (ప్రజా జ్యోతి) మార్చ్/ 27/2026/
వేడి గంజి పాత్రలో పడి మూడేళ్ళ బాలిక మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. కృష్ణ మండల ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం, గూడెబల్లూరు గ్రామానికి చెందిన బొల్ల సుధాబాయి (25), భర్త నర్సిములు, వ్యవసాయదారురాలు, కుటుంబంలో



# భయపెడుతోన్న భౌభౌ

ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటుకు అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

జిల్లా వ్యాప్తంగా కుక్కల సంఖ్య గణనీయంగా పెరగడం, వీధుల్లో స్వేచ్ఛగా గుంపులుగా సంచరిస్తూ ఒంటరిగా వెళ్లే వ్యక్తులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. చిన్నారులు కనిపిస్తే వెంటపడి దాడులు చేస్తూ ప్రాణాలమీదికి తెస్తున్న సంఘటనలు వందల సంఖ్యలో నమోదవుతున్నాయి.

స్టెరిలైజేషన్ మాత్రమే కాదు.. పౌరుల బాధ్యత కూడా

కుక్కల నియంత్రణ, వాటి సంక్షేమంపై సుప్రీంకోర్టు సైతం పలు మార్గదర్శకాలు జారీ చేసింది. వాటి ప్రకారం మునిసిపాలిటీలు స్టెరిలైజేషన్‌తో పాటు వాటికి ప్రత్యేక సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కానీ ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కార్యాచరణకు నోచుకోని పరిస్థితుల్లో పౌరులు కుక్కల నియంత్రణ, వాటి సంక్షేమానికి పలు జాగ్రత్తలు పాటించడం అవసరం. వీటిలో ప్రధానంగా మాంసం, చికెన్ సెంటర్ల వ్యర్థాలను, ఇళ్లలోని ఆహార పదార్థాలు, చెత్తను వీధుల్లో వేయకుండా, డంపింగ్ యార్డ్‌లకు మాత్రమే అప్పగించాలి. దీంతో కుక్కలకు ఆహారం అందుబాటులో లేని ప్రాంతాల నుంచి ఇతర ప్రదేశాలకు వలసవెళ్లే అవకాశం ఉంటుంది. ఫలితంగా ఆ ప్రాంతంలో కుక్కల సంతానోత్పత్తి తగ్గి, బెడద కూడా తగ్గే అవకాశాలు ఉంటాయి. కుక్కలకు ఆహారం పెట్టే జంతు ప్రేమికులు సైతం జనసమర్థం లేని ప్రదేశాల్లో, నిర్ణీత సమయాల్లో మాత్రమే పెట్టాలి. దీంతో కుక్కలు గుంపులుగా తిరిగి, బాటసారులపై దాడులు చేయకుండా ఉంటాయి. పెంపుడు కుక్కలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి. వా టిని రోడ్లపై వదిలిపెడితే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. వాటికి కూడా స్టెరిలైజేషన్ చేయడం ద్వారా సంఖ్యను తగ్గించవచ్చు. కుక్కల ప్రవర్తనను అర్థం చేసుకోవడమేగాక, వాటిని వేధించకుండా ఉండేందుకు పాఠశాలల్లో విద్యార్థులకు, కాలనీల్లో ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం





ఆరోగ్యంగా జీవించాలని శ్రీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని అదేవిదంగా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు.
భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ తీసుకున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని, సంఘు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్‌చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్లు,నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# కవిత కొత్త పార్టీ 'సర్వోదయ తెలంగాణ'

కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.

తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా 'సర్వోదయ తెలంగాణ' అనే నినాదంతో ఈ పార్టీని ప్రారంభిస్తున్నట్లు కవిత తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజల ఆకాంక్షల మేరకు ఒక కొత్త ప్రత్యామ్నాయ శక్తి అవసరమని భావించి ఈ అడుగు వేసినట్లు ఆమె వివరించారు. ఈ పార్టీ కేవలం అధికారం కోసం కాకుండా, తెలంగాణ అస్తిత్వాన్ని, అభివృద్ధిని కాపాడటానికి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 25న భారీ బహిరంగ సభ -- మునీరాబాద్ వేదికగా

వచ్చే ఏప్రిల్ 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని 'అధ్వయ కన్వెన్షన్‌లో' భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కవిత వెల్లడించారు. ఆ రోజున పార్టీ పేరును, జెండాను మరియు ఎజెండాను అధికారికంగా ప్రజల ముందుకు తీసుకురానున్నారు. అదే వేదికపై తన భవిష్యత్తు రాజకీయ కార్యాచరణను, పార్టీ అనుసరించబోయే వ్యూహాలను క్షుణ్ణంగా వివరిస్తామని ఆమె పేర్కొన్నారు.


రాజకీయ వర్గాల్లో ఆసక్తి
కవిత తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఇప్పటికే ఉన్న ప్రధాన పార్టీలకు ఈ కొత్త పార్టీ ఎలాంటి సవాల్ విసురుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే రోజుల్లో 'సర్వోదయ తెలంగాణ' ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియాలంటే ఏప్రిల్ 25న జరిగే సభ వరకు వేచి చూడాల్సిందే

## ముత్యాల తలంబ్రాలు సమర్పించిన వాకిటిశ్రీధర్,రమేష్ చంద్ర

**వనపర్తి ,మార్చి 27**

శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఆర్యవైశ్య నాయకుడు కలకొండ రమేష్ చంద్ర ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. రామాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలసి వాకిటి శ్రీధర్ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీరామా నవమి హిందువులకు అత్యంత ప్రత్యేకమైన పండుగైనందున సీతారాముల కల్యాణం కోసం పలు ఆలయాలలో గత పన్నెండు ఏండ్లుగా ముత్యాల తలంబ్రాలను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మరియు కలకొండ రమేష్ చంద్ర అందజేస్తుండటం ఆనవాయితీగా వస్తున్నది. శుక్రవారం ముత్యాల తలంబ్రాలు సమర్పించి పలువురి మన్ననలు పొందా రు. పట్టణములోని రామాలయం కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలసి ముత్యాల తలంబ్రాలు అందించారు.ఈ సందర్భంగా వాకిటిశ్రీధర్ మాట్లాడుతూ శ్రీరామ నవమి దేశ ప్రజలలో ఐక్యత,ధర్మబలం నింపాలని అదేవిధంగా ప్రజలంతా సుఖశాంతులోషాలతో ఉండేవిధంగా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.వాకిటి.శ్రీధర్, కె.రమేష్ చంద్ర శ్రీ రామ నవమి సందర్భంగా పట్టణములో వెంకటేశ్వర దేవాలయం, రామాలయం,బాలాంజనేయ స్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, పీర్లగుట్ట, మర్రికుంట,టీచర్స్ కాలనీ,గ్రామాలు కంభలా పురం, జగత్పల్లి,అచ్యుతాపురం, రాజానగరం, గోశాలలో ముత్యాల తలంబ్రాలు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఆహ్వానితులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి వాకిటి శ్రీధర్, కలకొండ.రమేష్ చంద్రను సన్మానించారు. కార్యక్రమంలో గురునాథం, నీలస్వామి, ఎర్ర శ్రీనివాస్,అరుణ్ యాదవ్, ఉంగ్లం తిరుమల్, పంపు శ్రీను, కిషోర్, బాలీశ్వరయ్య,విశ్వనాథం పాల్గొన్నారు



## వేడి గంజిలో పడి మూడేళ్ళ బాలిక మృతి

ఇద్దరు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.శుక్రవారం ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో, జాతర సందర్భంగా ఇంటిలో వంట పనులు జరుగుతున్న సమయంలో, పొయ్యి మీద వండిన రైస్ గంజి గిన్నెను పక్కన ఉంచిన సమయంలో ఆమె చిన్న కుమార్తె బొల్ల నందిని (3) ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు వేడి గంజిలో పడటంతో తీవ్ర
గాయలైన బాలికను వెంటనే రాయచూరు పీహెచ్ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం రాయచూర్ =×మీూ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ 27-03-2026 ఉదయం 11:14 గంటలకు బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటన పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగినదిగా కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని తెలిపారు. ఈ మేరకు ఎస్సై నవీద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మంత్రోనిపల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**ధన్వాడ మార్చి 27(ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మంత్రోనిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొందారుఉదయం నుంచే ఆలయ పరిసరాలు పండుగ వాతావరణంతో కళకళలాడాయి పూజారులు వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ పవిత్ర వేడుకను దర్శించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు తరలివచ్చారు మహిళలు మంగళహారతులు ఇస్తూ పురుషులు భక్తిగీతాలు పాడుతూ కార్యక్రమాన్ని మరింత భక్తి పరవశంగా మార్చారుకళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు గ్రామ పెద్దలు యువకులు మహిళలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారుఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు ప్రతి ఏడాది శ్రీరామ నవమిని ఇలాగే ఘనంగా నిర్వహించుకుంటామని వారు వెల్లడించారు



# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**– భక్తులతో కిటికీటలాడిన దేవాలయాలు.**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు మరియు నక్క బుడ్డయ్య దంపతులు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పండితులు వేదమంత్రోచరణల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామాలలో భజనలు మహిళలు మంగళహారతులు ఇచ్చి పిల్లలు సాంప్రదాయ వేషాధారణాలలో పాల్గొని వేడుకలను మరింత శోభను తీసుకొచ్చారు శ్రీరామనవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు పానకాలు బెల్లం నీరు చల్లని పానీయాలు పంపిణీ చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడగా గ్రామ పెద్దలు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సీతారాముల కల్యాణం మహోత్సవం

**తెలంగాణ రాష్ట్ర టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు**

**కొల్లాపూర్ మార్చి 27 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ అసెంబ్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్నగ్రామలో శుక్రవారం రోజు భక్తులు సీతారామ కళ్యాణ మహోత్సవములు. అంగరంగ వైభోగంగా వేడుకల సీతారాముల కల్యాణం మహోత్సవం సందర్భంగా, గ్రామల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, గ్రామలలో రైతులకు మంచి పంటలూ పండుతూ.ఆయురాఆరోగ్యాలతో సుఖసంతోషలతో గ్రామ అభివృద్ధి చెందాలని ఆ సీతారాముల ఆశీర్వాదాలు ఎల్లవేళలా గ్రామాల రైతులకు ఉండాలని భగవంతుని వేడుకున్న చింతలపల్లి జగదీశ్వరరావు, గ్రామ ప్రజలు పెద్దలు సీతారాముల కల్యాణం మహోత్సవంని గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి శ్రీరామ కళ్యాణ మహోత్సవంని అంగరంగ వైభవంగా, గ్రామ పెద్దలు ప్రజలు యూత్ అందరూ కలిసి పెద్ద ఎత్తున పాల్గొని ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా తన భుజాలపై వేసుకుని ఉపవాసాలు ఉండి పార్టీ తరపున పోటీ చేసే అవకాశం ఉందని అప్పట్లో కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ. కొల్లాపూర్ గడ్డ పైన మన ఊరు మన పోరు కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రామ్ను భారతదేశంలోనే తెలిసే విధంగా, లక్షలాది మందితో పెద్ద ఎత్తున ప్రోగ్రామును సక్సెస్ చేసిన భగీరథుడు చింతలపల్లి జగదీశ్వర్ రావు. అదేవిధంగా భారత్ జోడో యాత్రకు కొల్లాపూర్ నుండి 1.000 వెహికల్ తో పెద్ద ఎత్తున తెలంగాణ బార్డర్లో అడుగుపెడుతున్న ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, ఘన స్వాగతం పలికిన రథ సారథి చింతలపల్లి జగదీశ్వరరావు. కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలకు ముందు వెనుక బాధ్యత వహిస్తూ కార్యకర్తలకు, సర్దిచెప్పి వారిని సభలకు తరలించి కాంగ్రెస్ పార్టీకి ఊపు అందించిన మహారథి భగీరథుడు జగదీశ్వర్ రావు. కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న కార్యకర్తలకు మంచి చెడ్డ అన్ని సర్వస్వం ఆయనే భరించి. పార్టీని బలోపేతం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారు, అలాంటి మహానుభావునికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించకపోవడం కొల్లాపూర్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.



## నర్వలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు





**నర్వ మార్చి 27 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు, హోమం పూజలు, గణపతి పూజ అనంతరం 11 గంటలకు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా వేద పండితుల చేత జరిపారు, మండల కేంద్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయానికి విరాళాలు అందజేసిన, గ్రామస్తులను, శాలువాలంతో సన్మానించి సీతారాముల జ్ఞాపికలను అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు వీలైతే హనుమంత రెడ్డి, పెద్దింటి సంధ్యా ఆంజనేయులు, ఉప సర్పంచ్ దండు అజయ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బెక్కెంలో శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు









**చిన్నంబావి, మార్చి 27 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామం నేలబిల్కులో ఉన్న శ్రీరాముల వారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ వేడుకలు భక్తుల సందడి మధ్య కన్నుల పండువగా సాగాయి.గ్రామ సర్పంచ్ బొందిలి కమలాభాయ్ కమల్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు బొందిలి ధారాసింగ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన వారికి అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధారాసింగ్ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని “జై శ్రీరామ్” నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు.కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు, గ్రామ పెద్దలు, స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళల,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**చిన్నంబావి మార్చి 27 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో శ్రీ సీతారాముల దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో రొద్ద బిచ్చన్న, మేకల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలను బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట బాలకృష్ణ సలహాదారునిగా ముందుండి నడిపించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో అర్చకులు వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలను అందంగా అలంకరించి, రాములవారు సీతమ్మవారి మెడలో తాళి కట్టిన పవిత్ర ఘట్టాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, జయశ్రీ, రాములవారి వైపు కూర్చోగా, జనార్దన్, నిర్మల దంపతులు సీతమ్మవారి వైపు కూర్చొని కల్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువ



నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంచాలకట్ట గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవం

**కొల్లాపూర్ మార్చి 27 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మంచాలకట్ట గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా ఆంజనేయ స్వామి టెంపుల్ ఆవరణలో స్వామివారి ఆశీస్సులు తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు. శ్రీరామ నవమి వేడుకలు లోక కళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణం. ధర్మాన్ని కాపాడేందుకు తండ్రి మాట జవదాటకుండా 12 సంవత్సరాలు వనవాసం ఒక్క సంవత్సరం అజ్ఞాతవాసం చేసిన చేసి తిరిగి అయ్యోధ్యకు వచ్చిన,సీతారాములకు శ్రీరామనవమి రోజున సీతారాములకు కళ్యాణం, సీతారాముల వారి

జీవితాన్ని ప్రజల కోసం ఎన్నో త్యాగం చేసిన ప్రజాపాలకుడు లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన పవిత్ర బంధం సీతారాముల బంధం ఆదర్శం,శుక్రవారం రోజు మంచాలకట్ట గ్రామంలో డిప్యూటీ సర్పంచ్ సంఘముని శివయ్య ఆధ్వర్యంలో, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి దేవాలయంలో మా గ్రామ ప్రజలను చల్లగా చూడవయ్యా రామయ్య అని వేడుకుంటున్న ఉపసర్పంచ్. శ్రీరామ నవమి సందర్భంగా మంచాలకట్ట గ్రామ ప్రజలను పెద్దలు చిన్నలను పాడిపంటలతో సుఖశాంతులతో ఎల్లవేళలా కాపాడాలని కోరుతూ కరుణించాలని అర్చకులతో పూజలు జరిపించి, అదేవిధంగా ఆంజనేయ స్వామిని వేడుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులుడ



ఆర్ఎస్పి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర బోర్డు డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల లోక కళ్యాణం అంగరంగ వైభోగంగా జరిగిన సందర్భంగా అర్చకులతో తీర్థప్రసాదాలు అందుకుంటున్న దృశ్యం, మంచాలకట్ట మాజీ సర్పంచ్ విజయ్ స్వామివారిని మాగ్రామ ప్రజలను చల్లగా ఆశీర్వదించండి రామయ్య తండ్రి భక్తుడ ఆంజనేయ స్వామి అని వేడుకుంటున్న మాజీ సర్పంచ్ విజయ్. కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా రాములోరి కల్యాణం



**చిన్నంబావి, మార్చి 27 (ప్రజాజ్యోతి)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. లోకకళ్యాణార్థం నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర ప్రకారం, వేదపండితులు నిర్ణయించిన శుభ ముహూర్తానికి స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మేళతాళాల నడుమ, బ్రాహ్మణోత్తముల వేద మంత్రోచ్చారణల మధ్య ఈ మహోత్సవం వైభవంగా సాగింది. ఈ వేడుకను వీక్షించేందుకు పెద్దమారూర్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు, వడపప్పు, బెల్లం పానకం పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగానే క్యాతూర్ రాంరెడ్డి--యశోదమ్మ దంపతులు అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే బడ వెంకటేశ్వర్లు స్వామివారి సన్నిధిలో పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మధుసూదన్ రెడ్డి, జగ్గారి శ్రీధర్ రెడ్డి, లావణ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు హనుమంతరావు, వడ్ల బిచ్చన్న, రమణయ్య, ధర్మరెడ్డి, ఆటో వెంకటేష్, చట్టమోని ఆంజనేయులు, నగేష్, బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్, జగ్గారి భగవంత్ రెడ్డి, ప్రవీణ్ తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆధునిక పద్ధతులతో ఉత్పత్తిని పెంచుకోవాలి

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ : 27 మార్చ్ (ప్రజా జ్యోతి)**

తాడూర్ మండలపరిధిలోని మేడిపూర్ గ్రామంలోశుక్రవారం రైతులకు కూరగాయల పెంపకానికి ఉపయోగపడే ప్లాస్టిక్ ట్రేలు,సేంద్రియ ఎరువుల తయారీకి వర్మీ కంపోస్ట్ బెడ్లు,అదనపు ఆదాయ వనరుగా తేనెటీగల పెంపకానికి బాక్సులనుఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి పంపిణీ చేసారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పత్తిని పెంచుకోవాలని ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని రైతులు తమకు ఏ సహాయం కావాలన్నా నాతో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాంచంద్ర రెడ్డి,తాడూరు సర్పంచ్ మల్లయ్య,మేడిపూర్ సర్పంచ్ మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**-వివేక్ గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : మార్చ్ 27 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్స్ వివేక్ గ్యాస్ట్రో,లివర్ ఒ ఎండోస్కోపి సెంటర్ హాస్పిటల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇబ్బందుకు లేకుండా మెరుగైన వైద్యం అందించిమన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,స్థానిక కౌన్సిలర్లు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## ముఖ్య అతిథులు హాజరైన ఎమ్మెల్యే, చైర్మన్

**అచ్చంపేట మార్చి 27( ప్రజా జ్యోతి )**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని శ్రీ ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో వేలాది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా శ్రీ రాములవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై, సీతా రాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరై, సీతారాముల కళ్యాణోత్సవాన్ని భక్తుల నడుమ తిలకించారు. వచ్చిన భక్తులకు శ్రీ ఆంజనేయ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణ ప్రజానీకానికి శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.



ఆయన వెంట మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ భక్తులు, అంజనీమాత సేవాసమర్తి అధ్యక్షురాలు రాజపుత్ర సునితా బాయ్ ప్రధాన కార్యదర్శి దాశపత్రి శకుంతల కోశాధికారి ఓబుల శెట్టి హేమలత తదితరులు ఉన్నారు

# చిన్నమారూర్ గ్రామంలో ఘనంగా రాములోరి కల్యాణం







**చిన్నంబావి, మార్చి 27 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలోని చారిత్రాత్మక శ్రీరాముల వారి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ మహోత్సవాలను గ్రామ దేవాలయ కమిటీ, రైతు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, "జై శ్రీరామ్"నినాదాలతో ఆలయం మారుమోగింది.ఈ సందర్భంగా రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దాసరి రవీందర్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పోగుల రామస్వామి దంపతులు ప్రతి సంవత్సరం మాదిరిగానే భక్తులకు బెల్లం పానకం పంపిణీ చేశారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలూరు హోటల్ మహేష్ అన్నదానం నిర్వహించగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, ఉపసర్పంచ్ పింజరి భాష, దేవాలయ కమిటీ సభ్యులు గుండ వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి, వారాల శ్రీనివాసులు, గొల్ల మద్దిలేటి, గిరెడ్డి నారాయణరెడ్డి, మేడిపల్లి రవీందర్ రెడ్డి, రైతు కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**ధన్వాడ మార్చి 27 (ప్రజా జ్యోతి)**
నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణం భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు మండల కేంద్రం ధన్వాడలో ఈ సందర్భంగా ప్రత్యేక వేడుకలు ఘనంగా జరిగాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ పీ జ్యోతి పట్టు వస్త్రాలను బ్యాండ్ మేళాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి దేవస్థానానికి సమర్పించారుపురోహితులు వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై దైవదర్శనం చేసుకున్నారు కార్యక్రమం అనంతరం అన్నదానాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారుఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పగా గ్రామస్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణం



**మహమ్మదాబాద్ మార్చి 27 ( ప్రజా జ్యోతి )**
మండల కేంద్రంలోని రామాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. భక్తుల నినాదాలు, మంగళవాయిద్యాల మధ్య కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.కళ్యాణం అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు, మహిళలు, యువకులు మరియు పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ వేడుక భక్తి భావాన్ని మరింతగా పెంపొందిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

## ఆధునిక పద్ధతులతో దిగుబడిని పెంచుకోవాలి

### -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : మార్చి 27 (ప్రజా జ్యోతి)**
ఆధునిక పద్ధతులను పాటించి వ్యవసాయంలోదిగుబడులని పెంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ మండలానికి చెందిన లబ్దిదారులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేసారు.అనంతరం రైతులతోఆత్మీయంగా ముచ్చటిస్తూ,ఆధునిక సాగుతో ఆశించిన స్థాయిలో దిగుబడులు పొందవచ్చని ఆధునిక పద్ధతులను ఉపయోగించి నీటి సంరక్షణతో పాటు దిగుబడులు పెంచుకోవాలని రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,రైతులు పెద్ద పాల్గొన్నారు.

## అగ్ని ఆహుతికి.. పూరి "గుడిసె దగ్ధం"

- సకాలంలో స్పందించిన ఫైర్స్ సిబ్బంది
- శాంతమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది
- రెండవ వార్డ్ కౌన్సిలర్ సుందరి నిర్మల బాలరాజ్



**అచ్చంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని రెండవ వార్డ్ సాయి నగర్ కాలనీలో ఎన్ రాములు శాంతమ్మ వారి పూరి గుడిసెలు అకస్మాత్తుగా మంటలు చెల రేగడం ద్వారా పూరి గుడిసె ఆహుతికి దగ్ధమైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సకాలంలో కాలనీవాసులు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ స్పందించి ఫైర్ అధికారులకు ఫోన్ ద్వారా తెలపడం సకాలంలో స్పందించిన ఫైర్ అధికారులు వచ్చి మంటలు ఆర్పడం ద్వారా కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలకు పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. అదేవిధంగా ఎండాకాలం నేపథ్యంలో పూరి గుడిసెలో నివసిస్తున్న వారు జాగ్రత్తగా జీవనం కొనసాగించాలని వారికి సూచించారు. కౌన్సిలర్ వెంట కాంగ్రెస్ శ్రేణులు కాలనీవాసులు సుంకరి లింగం, తదితరులు ఉన్నారు

